విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి నెం. 6
ఆదివారం 31, మార్చి, 2024

కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర – గొలుగొండ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని నర్సీపట్నం డీఎస్పీ జిఆర్ఆర్ మోహన్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలో గొలుగొండ సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో ఎల్లవరం, గుండుపాల, బీడి గుమ్మల గ్రామాల్లో అన్ని వీధుల్లో సిఐఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హరి, సిఐఎస్ఎఫ్ కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

ప్యాకేజీ కోసం కూటమి అభ్యర్థుల ఫీట్లు

దిగజారి సీఎం రమేష్‌కు భజన నవ్వుల పాలవుతున్న నేతల తీరు

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: జిల్లాలో కూటమి అభ్యర్థుల తీరు నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అనే చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర టైగర్‌గా పిలవబడుతూ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అనా కొడుకు, చేతకాని దద్దమ్మ, పనికిమాలిన వాడు అంటూ సందర్భం దొరికిన చోటల్లా బూతులు తిట్టే మాజీ మంత్రి, ప్రస్తుత నర్సీపట్నం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చింత కాయల అయ్యన్నపాత్రుడు, అవినీతి మచ్చలేని నాయకుడిగా పిలవబడుతూ సందర్భం వున్న లేకపోయినా పోలవరం, సృజల స్రవంతి, హంద్రీనీవా తదితర ప్రాజెక్టుల ప్రస్తావన తీసుకువస్తూ ప్రభుత్వాన్ని విమర్శించే మరో మాజీ మంత్రి ప్రస్తుత అనకాపల్లి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ తదితర కూటమిలో ఉన్న అభ్యర్థులందరూ బీజేపీ తరఫున కూటమి నుంచి ఎంపీగా పోటీ చేసే సీఎం రమేష్‌కు భజన బృందంగా మారడంపై జిల్లాలో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిన్న మొన్నటి వరకు స్థానికులే ముద్దు, బయటివారు వద్దు అనే నినాదాన్ని బలంగా వినిపించిన ఈ నేతలు తమ స్థాయిని, వయస్సును మర్చిపోయి సీఎం రమేష్ చేసిన ర్యాలీలో హడావిడి చేయడం చూసినవారికి విచిత్రంగాను, వీరి పరిస్థితి జాలిగాను ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఫోర్జరీ సంతకాలతో, నకిలీ డాక్యుమెంట్లతో బ్యాంకులను మోసం చేసి కోట్లాది రూపాయలను కాజేసిన సీఎం రమేష్‌పై ఇప్పటికే పలు కేసులు ఉన్నాయి. కేసుల మాఫీ కోసం 2019లో బీజేపీలో చేరిన రమేష్ రాజ్యసభ సీటును కొనుక్కున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటివరకు ప్రత్యక్ష రాజకీయాలు చెయ్యని సీఎం రమేష్‌కు రాజకీయాల్లో అపార అనుభవం ఉందని, ఆయన గెలుపు ద్వారా అనకాపల్లి జిల్లా సస్యశ్యామలమవుతుందని ఈ మాటలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. కార్పొరేట్ స్థాయి రాజకీయాలు చేసే సీఎం రమేష్‌ను ప్రసన్నం చేసుకుంటే ఆయన ఇచ్చే ప్యాకేజీతో ఎన్నికల తంతు ముగించాలనే ఆలోచనతో కూటమి అభ్యర్థులు సీఎం రమేష్ వద్ద వద్దిగాని ఫీట్లు ప్రదర్శన చేస్తున్నారనే ఆరోపణ ఉంది. శుక్రవారం జరిగిన సీఎం రమేష్ స్వాగత ర్యాలీ, అనంతరం జరిగిన బహిరంగ సభ ను చూస్తేనే అర్థమవుతుంది. లేని దాన్ని కొని తెచ్చుకున్నారని ఆ ర్యాలీకి సభకు దాదాపుగా టీడీపీ శ్రేణులు, అంతంత మాత్రం ఉన్న జనసైనికులు దుమ్ము కొట్టారు. టీడీపీ శ్రేణులకు, జన సైనికులకు ఉన్న కనీస ఆత్మగౌరవం ఈ పెద్ద నాయకులకు లేకపోవడం, రమేష్ దండకం జపించడంపై కూటమిలోనే కాక రేపుతుంది. ఈ నేతల తీరు పట్ల జిల్లా ప్రజలు నవ్వుకుం టున్నారు. ఇంకా ఇలాంటివి ఎన్ని ఫీట్లు చూడాలో అంటూ

పోలింగ్ బూత్‌ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర – కోటవురట్ల: మండలంలో ఉన్న 52 పోలింగ్ బూత్‌ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గీతాంజలి అధికారులకు ఆదేశించారు. శనివారం మండలంలో కైలాసపట్నం, పందూరు, గొట్టివాడ, కోటవురట్ల గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్‌ల ను ఆమె పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల వద్ద విద్యుత్, వాటర్ సౌకర్యం ఇతర మౌలిక సదుపాయాలు పక్కాగా కల్పించాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గంలో ఉన్న 2,47,500 మంది ఓటర్లు గాను 290 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలో కే వెంకటాపురం, కొడవటిపూడి గ్రామాల్లో ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, ఎస్ఐ రమణయ్య, పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపమాక పుణ్యక్షేత్రానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర – నక్కపల్లి: మండలంలో శనివారం ఉత్తరాంధ్ర పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకటేశ్వరుని దర్శించుకొనేందుకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మేరకు కొండపై ఉన్న స్వామి నిజరూపానికి ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. క్రింద ఆలయంలో ఉభయదేవేరులతో కూడిన కళ్యాణ వెంకటేశ్వరుడిని కనులారా చేసేందుకు భక్తులు తరలివచ్చారు. భక్తుల గోవిందనామస్మరణతో ఆలయం మార్మోగింది. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదా చార్యులు, అర్చకులు పీసపాటి శేషాచార్యులు పూజ కార్యక్రమాలు చేశారు.

పథకాలు చూసి వైసీపీకి ఓటు వేయాలి

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు

విశాలాంధ్ర – పాయకరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలు చూసి ప్రజలు వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు కోరారు. మండలంలోని కేశవరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేసిన పథకాలు తిరిగి మరలా అమలు జరగాలంటే వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, ధనిశెట్టి బాబూరావు, వైసిపి జిల్లా ప్రధాన కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, జనరపు తాతారావు, కొంతం నరేష్, పల్నాటి లచ్చబాబు, కోడా కోటేశ్వరరావు, చోడిపల్లి శ్రీనివాస రావు, పన్నీరు పాపారావు, దేవవరపు రాజేష్‌ఖన్నా, గెడ్డమూరి శ్రీనివాసరావు, మేడిశెట్టి రామగోవింద, మేడిశెట్టి రాము, పల్లెల వెంకట్, యజ్జల సత్యనారాయణ, పాలవర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గొండుపాలెం సర్పంచ్ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర – కే.కోటపాడు: టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు సమక్షంలో గొండుపాలెం సర్పంచ్ బండారు లక్ష్మణరావు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతోపాటు ఏడుగురు వార్డ్ మెంబర్లు, మాజీ వైస్ సర్పంచ్‌తో పాటు మరో ఏడుగురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో జాయిన్ అయ్యారు. వారికి పైలా సాదరంగా స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ టీడీపీతో మాత్రమే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీతో సూపర్ సిక్స్ పథకాలు, మాడుగుల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రానికి చంద్రబాబు సీఎం అయితే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు రొంగలి మహేష్, క్లస్టర్ ఇన్‌ఛార్జి లెక్కల మల్లేశ్వరావు, మాజీ ఎంపీపీ సబ్బవరపు రామునాయుడు, సర్పంచ్ బండారు లక్ష్మణరావు, బండారు వెంకన్న పాత్రుడు (చిన్న దొర), మాడుగుల నియోజకవర్గం బీజేపీ అధ్యక్షులు మల్లారెడ్డి శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు కోటాన ఈశ్వరరావు, కె.కోటపాడు జనసేన పార్టీ అధ్యక్షులు బాలిబోయిన సంతోష్, లెక్కల అవతార మూర్తి, బండారు ముత్యాల పాత్రుడు, బూత్ ఏజెంట్ నాగిరెడ్డి అన్నంనాయుడు, జాగరపు దేముడు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

విశాలాంధ్ర – అచ్యుతాపురం: స్థానిక గురుకుల పాఠశాలలో 6,7,8,9 తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు ఏప్రిల్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ఎం.ప్రమీలాకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఏప్రిల్ 25న రాత పరీక్ష ఉంటుందన్నారు. జిల్లా ప్రధాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. వెబ్‌సైట్ https//aprs.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అనుమతుల్లేని లేఅవుట్లపై చర్యలేవి...?

విశాలాంధ్ర – పాయకరావుపేట: మండలంలోని శ్రీరాం పురం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తున్నటే సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసు కోలేదు. గ్రామంలోని సర్వే నెంబరు 41, 48లలో సుమారు 8ఎకరాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా లేఅవుట్ వేస్తున్నారు. లేఅవుట్ వేయాలంటే వ్యవసాయ భూమిని వ్యవసాయే యేతర భూమిగా మార్చే సమయంలో కన్వర్షన్ చేయించు కోవాలి. అనంతరం పంచాయతీ నుండి అనుమతులు పొందాలి, లేదంటే నేరుగా ఉడా నుండి అనుమతులు పొందవచ్చు. అయితే ఇక్కడ వేసిన లేఅవుట్‌కు కన్వర్షన్ చేయించుకున్నారో గాని, పంచాయతీ నుండి కాని, ఉడా నుండి గాని ఎటువంటి అనుమతులు లేవు. అంతేగాక లేఅవుట్ వేసేందుకు 200లకు పైగా ట్రిప్పర్లతో గ్రావెల్ తరలించారు. లేఅవుట్లో గ్రావెల్ తరలించేందుకు కూడా ఎటువంటి అనుమతులు లేవు. ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ రవాణా జరుగుతున్నా రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. గత నాలుగు నెలలుగా ఇక్కడ లేఅవుట్ వేసే పనులు జరుగుతున్నా ఏ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అంతేగాక శ్రీరాంపురం పంచాయతీ పరిధిలో గతంలో కూడా ఎటువంటి అనుమతులు లేకుండా లేవుట్ వేసి ప్లాట్లు అమ్ముకున్నా జరిగినా అధికారులు చర్యలు తీసుకోలేదు. కనీసం వీటికి లాండ్ కన్వర్షన్ కూడా చేయించలేదు. ఈవిషయమై పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణను వివరణ కోరగా లేఅవుట్ వేస్తున్నట్లు సమాచారం అందిందని, లేఅవుట్‌కు పంచా యతీ నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, పరిశీలించి నోటీసులు జారీ చేసి, చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆర్థిక క్రమశిక్షణతో జీవితాన్ని సంతోషంగా గడపాలి: ఎస్పీ మురళీకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: పదవీ విరమణ తరువాత జీవితాన్ని ఆర్థిక క్రమశిక్షణతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆయురారోగ్యాలతో గడపాలని ఎస్పీ మురళీకృష్ణ సూచించారు. జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమం ఎస్పీ కార్యాలయంలో జరిగింది. ఏ.ఆర్. ఎస్ఐ టి.అప్పారావు(ఆర్మ్ రిజర్వ్) జి.ధనరాజు, హెడ్ కానిస్టేబుల్ (బీడీకాడ పిఎస్)లు ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న సందర్భంగా వారిని ఎస్పీ ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల్లో కల్లా పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యో గంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించా లన్నారు. కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో ప్రవేశించి సుమారు 40 సంవత్సరాలపాటు విశేష సేవలు అందించి ఏఆర్ ఎస్సైగా, హెడ్‌కానిస్టేబుల్‌గా పదవీవిరమణ పొందడం అభినంద నీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి కలవవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఎ.బి.శారద, ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, సతీష్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పసుపు జెండాను మోస్తూనే ఉంటా

కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి బండారు

విశాలాంధ్ర – పరవాడ: తన కట్టె కాలేంత వరకూ పసుపు జెండా మోస్తూనే ఉంటానని మాజీ మంత్రి బండారు సత్య నారాయణమూర్తి స్పష్టం చేశారు. బండారు స్వగ్రామం వెన్నెల పాలెంలో శనివారం పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తన రాజకీయ సుదీర్ఘ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన నాటి నుంచి ఇప్పటి వరకూ పార్టీ కోసం ఎన్నో పోరాటాలు చేశానన్నారు. పార్టీ కోసం విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సీఎం జగన్‌లతో పోరాటం చేసిన తనకు ఏ పాపం చేసానని టిక్కెట్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు వైసీపీ నుంచి ఆఫర్లు వచ్చిన మాట వాస్తవమేనన్నారు. కానీ వాటిని తిరస్కరించానని చెప్పారు. 45 సంవత్సరాలు సుదీర్ఘంగా పార్టీ కోసం కష్టపడిన తాను ఏ రోజూ పార్టీకి అన్యాయం చేయలేదన్నారు. టీడీపీ పదవులు ఇచ్చినా ఇవ్వకపోయినా పార్టీకి ఎప్పుడూ విధేయంగానే ఉన్నానని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం తనపై 11 కేసులు బనాయించినా వెనక్కి తగ్గకుండా పార్టీ కోసమే పనిచేశానని చెప్పుకొచ్చారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీలు మారిన వ్యక్తులకు పెందుర్తి సీటు ఎలా ఇస్తారని బండారు ప్రశ్నించారు. పార్టీ నిర్ణయంతో తాను 26 రోజులు నిద్రలేని రాత్రులు గడిపానని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ తనకు సీటు కేటాయించక పోయినా వర్రీకాలేదన్నారు. తాను మాత్రం పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు. పార్టీ మార్పు వార్తలంతా దుష్ప్రచారమని కొట్టిపారేశారు. వైసీపీ నుంచి ఆఫర్లు వచ్చిన మాట వాస్తవ మేనన్న బండారు తాను టీడీపీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. తనకు పదవులు కంటే పార్టీ భవిష్యత్తే ముఖ్యమని సత్యనారాయణమూర్తి తెల్చిచెప్పారు. ఈ ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నూకాలమ్మ గరగలు ఊరేగింపు

విశాలాంధ్ర – గొలుగొండ: గొలుగొండలో ప్రసిద్ధిగాంచిన లింగంపేట శ్రీ నూకాలమ్మ జాతర సందర్భంగా గరగలను శనివారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహిం చారు. నూకాలమ్మ జాతరకు ముందుగా ప్రతి ఏటా ఈ గరగలను అన్ని గ్రామాల్లో ఊరేగించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే నూకాలమ్మ జాతరను అందరి సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు ఆలయ నిర్వహణ ఉత్సవ కమిటీ తెలిపింది.

బాల్య వివాహాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర – నక్కపల్లి: ఆడపిల్లలకు పెళ్లి వయస్సు రాకుండా బాల్య వివాహాలు చేయడానికి ప్రయత్నిస్తే వాటిని కలిసికట్టుగా నివారించాలని స్థానిక సీఐ విజయకుమార్ సూచించారు. ఈ మేరకు మండలంలో చేరిక కొత్తూరు గ్రామంలో ఒక బాల్య వివాహం జరుగుతుందనే సమాచారం రావడంతో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.లలిత, సెక్రటరీ రాజు, ఎస్సైలో అమ్మాజీ, సీఐ విజయకుమార్ చేరుకున్నారు. బాల్య వివాహాన్ని ఆపేందుకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించి సూచనలు చేశారు.

ములకలాపల్లిలో చోరీ

విశాలాంధ్ర – దేవరాపల్లి: దేవరాపల్లి మండలం ములకలాపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు లక్ష్మి ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు దొంగలించుకుపోయారు. శనివారం ఉదయం దేవరాపల్లి పోలీసు స్టేషన్‌లో లక్ష్మి ఫిర్యాదు చేసింది. ఎస్ఐ డి.నాగేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దాడిని కలిసిన సీఎం రమేష్

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావును ఆయన నివాసంలో కూటమి ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఇరువురి మధ్య ఉత్తరాంధ్ర అనకాపల్లి పార్లమెంట్ అభివృద్ధి గురించి రాష్ట్ర రాజకీయాల గురించి సుదీర్ఘ చర్చ జరిగింది. అనకాపల్లి ఎంపీగా గెలవడానికి తమ పూర్తి మద్దతును దాడి ప్రకటించారు.

ఎన్నికల్లో ప్రచారాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలి

విశాలాంధ్ర – వి.మాడుగుల: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ర్యాలీ చేయాలన్న సమావేశాలు నిర్వహించాలన్న 48 గంటల ముందుగా ముందస్తు అనుమతి తీసుకోవాలని మాడుగుల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జివి.సత్యవాణి అన్నారు. శనివారం ఉదయం ఆమె మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఎన్నికల నియమావళి గురించి ఎటువంటి సందేహాలు ఉన్న తమ కార్యాలయాన్ని సంప్రదించి తెలుసు కోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాలలో వసతి సమస్యలు గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల తహశీల్దార్ టి.సత్యనారాయణ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ వి.పూర్ణయ్య పాల్గొన్నారు.

ఎన్నికలలో ఓటు వేసేందుకు దివ్యాంగులు, వృద్ధులకు సౌలభ్యం

జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: రానున్న సార్వత్రిక ఎన్నికలలో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అవసరమైన సౌకర్యాలు, సౌలభ్యం కల్పించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. శనివారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి సౌలభ్యం తప్పక వినియోగించుకునే విధంగా వృద్ధులు, దివ్యాంగులకు క్షుణ్ణమైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆయా శాఖలకు చెందిన అధి కారులు, సంస్థల ప్రతినిధులు ఎన్నికల యంత్రాంగానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. 85 సం.లు నిండిన వృద్ధులు, పోలింగ్ బూత్‌కు వచ్చేందుకు వీలుకాని దివ్యాంగులు వారి ఇంటివద్దే ఓటుహక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పించేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియకు ముందుగా ఫారం–12డిలో బిఎల్ఓల ద్వారా దరఖాస్తు చేసి అనుమతి తీసుకోవాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అయితే ఒకసారి అనుమతి పొందినట్లయితే ఇంటివద్దే ఓటు వేయవలసి వుంటుందన్నారు. దివ్యాంగులకు సహాయకుల విషయంలో కూడా ఇచే షరతులు వర్తిస్తాయని తెలిపారు. అయితే ఈ ఓటింగ్ ప్రక్రియ వలన రహస్య ఓటింగ్‌కు భంగం కలగదని వివరించారు. అంధుల సౌకర్యం కొరకు బ్రెయిలీ లిపిలో వుండే మోడల్ బ్యాలట్ పేపరు, ఒరిజినల్ బ్యాలట్ పేపరు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఏ.హేమంత్, డి.ఈ.వో. ఎం.వెంకట లక్ష్మమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, దివ్యాంగ శాఖ ఎ.డి. జివిబి జగదీష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, ఎమ్.వి.ఎస్.ఎస్. అధ్యక్షులు పి.ఎస్.టి. పట్నా యక్, బినిటి కార్యదర్శి బి.శ్రీరామమూర్తి, వి.సి.ఎ.వి. అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అనకాపల్లి

పేజి : 2

ఆదివారం 31, మార్చి 2024

రామాలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా అభ్యర్థి కంబాల...

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో డిఎల్ పురం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామాలయ ఆలయ ప్రతిష్ట కార్యక్రమం శనివారం వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా జరిగింది .ఈ ఆలయ ప్రతిష్ట సందర్భంగా రాజం శాసనసభ్యులు ప్రస్తుత పాయకరావుపేట వైకాపా అభ్యర్థి కంబాల జోగులు రాష్ట్ర రాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ తోపాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ నిర్వహకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నిర్వాహకులు కంబాల జోగులు తోపాటు రామకృష్ణ లను సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

నిరుద్యోగ యువకులను నట్టేట ముంచిన జగన్

టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిరుద్యోగ యువకులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాయమాటలు నంగనాచి మాటలు చెప్పి వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి 57 నెలల తర్వాత తూ తూ మంత్రంగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగ యువకులు ఆశలపై నీళ్లు చల్లారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇప్పటికే టెట్ పరీక్షలలో అర్హత పొంది ఉన్నారని అదే విధంగా గత ఐదు సంవత్సరాల కాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసి కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకొని సెంట్రల్ వాళ్లకి వేలాది రూపాయలు చెల్లించారని తీరా ప్రభుత్వం నోటిఫికేషన్ విషయములో లోపాలు తెలుసుకునే నిరుద్యోగులను నమ్మించడానికి నోటిఫికేషన్ ఇచ్చారని వారు ఎంతో నమ్మకంతో ఆశలు పెట్టుకున్న దానికి నిరాశ మిగిలిందని నాగ జగదీష్ అన్నారు. డీఎస్సీ నిర్వాహణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మొదట ప్రకటించిన షెడ్యూల్ మార్చి రెండవ షెడ్యూల్ విడుదల చేసిన పరీక్షలు నిర్వహణలో చేతులెత్తేసారని దీనికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వలేదని పాఠశాల విద్యాశాఖ సాకుగా చూపిస్తున్న అసలు డీఎస్సీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయం తేటతెల్లమైందని నాగ జగదీష్అన్నారు. రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి ముద్ద కాశి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి ముఖ్య మంత్రి జగన్ రెడ్డి మెగా డీఎస్సీ నిర్వహించి తీరుతామని చెప్పిన పెద్దలు ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేని అసమర్థత ప్రభుత్వం అని, గత సంవత్సరం 10416 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసి వివిధ శాఖలకు సంబంధించిన పోస్టులను నేటికీ భర్తీ చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అని, అలాగే గ్రూప్ వన్ గ్రూప్ టు 763 పోస్టులు గందరగోళం సృష్టించి అమ్మేసుకున్నారని ఈ విషయంలోనూ కూడా నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేశారని మోసానికి మారుపేరు జగన్ రెడ్డిని నాగ జగదీష్ మండిపడ్డారు. అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు హయాంలో 1984,86,89 సంవత్సరాలలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో కూడా 1996,98, 2000, 2001, 2002, 2003 ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు భర్తీ చేశారని విభజిత ఏపీలోనూ 2014,2018 లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేశారని అదేవిధంగా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగాఉన్నప్పుడు 2006,2008లో నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేశారని ఏ ప్రభుత్వంలోనూ సరిగ్గా మూడు నెలలకు ముందు ఎన్నికల సమయంలో నోటిఫికేషన్లు ఇవ్వలేదని, అలాగే ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మొట్టమొదటిసారిగా జగన్ రెడ్డి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేని తొలి ప్రభుత్వంగా జగన్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే రికార్డులకి ఎక్కిందని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జీవీఎంసీ 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో శనివారం దాసరిగడ్డ రోడ్ లో వైసిపి ఎంపీ అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల కుమార్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతమ్మ గడపగడపకు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారలో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్రం లో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మమ్మల్ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బుడీ ముత్యాల నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదలకి సొంతింటి కల నెరవేర్చారని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డినీ ముఖ్యమంత్రిగా చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.మే 13వ తారీఖున జరగబోయే ఎన్నికల్లో తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేసి మమ్మల్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, అనకాపల్లి నియోజకవర్గ జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, 81 వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి ఆరాధ్య దైవం ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి ఘనంగా సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం

దిశా ఎస్ఐ రాములమ్మ

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆడది అంటే అబల కాదు సబలా అని నిరూపించాలని దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాములమ్మ పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం బగులువాడ పంచాయతీ దర్జీ కాలనీ నందు శారద వ్యాలీ డెవలప్మెంట్ సమితి , లూపిన్ ఫార్మా కంపెనీ గత 60 రోజులుగా ఇస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం ముగింపు జరిగింది. ఈ కార్యక్రమం కి దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాములమ్మ హాజరై ప్రసంగించారు. నేడు నారీశక్తి లేనిదే ఏ పని జరగటం లేదని ఇలాంటి శిక్షణలో మహిళలకు అన్ని రకాలుగా ఉపయోగపడతాయని, కేసులు విషయంలో నిజాయితీగా ఉన్న ఎటువంటి కేసులైనా సరే న్యాయం చేయటానికి నేను ముందు ఉంటానని ఇలాంటి శిక్షణను సద్విని చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. లూపిన్ ఫార్మా కంపెనీ సైట్ హెడ్ రాజేష్ కేటీ మాట్లాడుతూ. మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తామని రానున్న రోజుల్లో మహిళలకు డ్రైవింగ్ లో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. హెచ్ .ఆర్. మేనేజర్ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం జరుగుతుందని దానికి లూపిన్ సంస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. జోగి నాయుడు మాట్లాడుతూ. మహిళలు తమ కాళ్లపై తమ నిలబడటానికి ఇలాంటి శిక్షణలు ఉపయోగపడతాయని మహిళల కుటుంబాల్లో చేదోడువాదోడుగా ఉండుటకు ఇలాంటి శిక్షణలు చేసిన తర్వాత ఆ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి శిక్షలు ఏర్పాటు చేయడంలో సమస్త ఎప్పుడూ ముందుంటుందని అన్నారు .అనంతరం శిక్షణ పూర్తి చేసిన 60 మంది మహిళ సభ్యులకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది దర్జీ కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దోపిడీ లక్ష్యంగా వైసిపి పాలన

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: దోపిడీ లక్ష్యంగా వైసిపి పాలన సాగుతుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో నియోజకవర్గానికి ఒక వీరప్పన్ తయారయ్యారని జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఆరోపించారు .స్థానిక కొణతాల సుబ్రహ్మణ్యం ఏసీ కళ్యాణ మండపంలో81 డివిజన్ (పాత 16 17 20 వార్డుల) కార్యకర్తలతో కాఫీ విత్ క్యాడర్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ ముఠాలతో కొంతమంది వైకాపా నాయకులకు సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. దేశంలోనే కల్తీ మద్యం అమ్ముతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు.వైకాపా పాలనలో రాష్ట్రం గంజాయి కేంద్రంగా మారింది అన్నారు. ఈ ప్రభుత్వానికి చరమ గీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు .ఎమ్మెల్యేగా తాను ఎంపీగా సీఎం రమేష్ కూటమి తరపున పోటీ చేయడం జరుగుతుందన్నారు.తనకు గాజు గ్లాసు ఎంపీ అభ్యర్థికి కమలం గుర్తుపై ఓటు వేయాలని ప్రజల్లోకి విస్తృతంగా గుర్తులు తీసుకు వెళ్లాలని సూచించారు. మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్య నారాయణ మాట్లాడుతూ. రామకృష్ణ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు .టీడీపీ-జనసేన-బీజేపీ శ్రేణులతో జరిగిన ఈ సమావేశానికి టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర అద్యక్షత వహించారు. కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు .చంద్రబాబు పాలన రాష్ట్రంలో అవసరం అన్నారు .ఈ కార్యక్రమంలో మూడు పార్టీలకు చెందిన నేతలు బొద్దపు ప్రసాద్ దూలం గోపి .దనాలు విష్ణు చౌదరి బుద్ధ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రను తీవ్ర అన్యాయం చేసిన బిజేపి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ ను ఓడించండి - సిపిఎం

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ఉత్తరాంధ్రను తీవ్ర అన్యాయం చేసిన బిజెపి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ ను ఓడించాలని సిపిఎం పార్టీ అనకాపల్లి మండల కమిటీ పిలుపునిచ్చారు. సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల పార్టీ కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ. ప్రాణ త్యాగ్యాలతో నిర్మించిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను అక్రమంగా అమ్మాలని ప్రయత్నిస్తున్న బిజెపి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేస్తుంది. విశాఖ రైల్వే జోన్ ఇవ్వ లేదు. ఉత్తరాంధ్ర అభివృద్ధి నిధులను బిజెపి అధికారంలో వచ్చిన వెంటనే నిలుపుదల చేశారని ఆరోపించారు. పోలవరం నిర్మించడంలో గాని, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదాను ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసింది. ఇటువంటి అనేక సమస్యలు ఉన్నప్పటికీ రాజ్యసభ సభ్యులుగా ఉన్నటువంటి సీఎం రమేష్ ఏ రోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గురించి మాట్లాడలేదు. పైగా బ్యాంకుకు ఫోర్జరీ సంతకాలతో 450 కోట్లు రూపాయలు లూటీ చేశారని అన్నారు.ఇటువంటి దొంగలను గెలిపించి నట్లయితే ఉత్తరాంధ్రను దోచుకోని తన సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే అవకాశం ఉన్నది. కనుక ఉమ్మడి బిజెపి అభ్యర్థి అయిన సీఎం రమేష్ ను ఓడించాలని, ఆయనను ఎవరైతే ఓడించే శక్తి ఉంటుందో వారికి ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలం కమిటీ సభ్యులు కాళ్ళ తేలయ్య బాబు, బి.ఉమామహేశ్వరరావు, బుగిడి నూకప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమను పంచడమే క్రైస్తవ సిద్ధాంతం

క్రైస్తవ సంఘాల రన్ ఫర్ జీసస్ లో వక్తలు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: అనకాపల్లి పట్టణంలో గుడ్ ఫ్రైడే , ఈస్టర్ పర్వ దినాల సందర్భంగా శనివారం క్రైస్తవ సంఘాలు , యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రైస్తవ సంఘాల నుంచి విశ్వాసులు, యవనస్తులు , పిల్లలు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చి నుంచి నెహ్రూచౌక్ ,రింగ్ రోడ్ ,రైల్వే స్టేషన్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ప్ల కార్డులు, జెండాలు చేత పట్టుకొని ఆధ్యాత్మిక గీతాలను ఆలపిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధన టీవీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ రెవరెండ్ కే సన్నీ జేమ్స్ మాట్లాడుతూ. ప్రపంచ మానవాళి రక్షణ కోసం యేసు క్రీస్తు తన ప్రాణాన్ని అర్పించి ముక్తిని ప్రసాదించారన్నారు. పొరుగువారికి ప్రేమను పంచడమే క్రైస్తవ సిద్ధాంతమని చెప్పారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ద్వారా దేవుని ప్రేమను వెల్లడిపరచడమే లక్ష్యమన్నారు. అలాగే యుపిఎఫ్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్. ప్రకాష్ మాట్లాడుతూ. ప్రపంచ శాంతి కోసం క్రైస్తవ సమాజం ప్రార్ధన పోరాటాలు చేస్తుందన్నారు . ప్రతి ఒక్కరూ ప్రేమ భావాలు కలిగి ఉండేందుకు సేవకులు కృషి చేస్తున్నారన్నారు. దేశం సుభిక్షంగా ఉండేందుకు క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో నిత్య ప్రార్ధనలు జరుగుతున్నాయని చెప్పారు .నశించిపోతున్న ఆత్మల రక్షణార్థమై భారము కలిగి క్రైస్తవ సమాజం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు బిషప్ క్రాంతి పాల్ ,దైవజనులు కెపిడిఆర్ ప్రసాద్ ,యేసు రత్నం, రాజబాబు, వినోద్ అబ్రహం ,సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ప్రతినిధులు జోసెఫ్ ,అబ్రహం, కసింకోట ప్రతినిధులు పీటర్ వైస్ మాన్, మంత్రి జయ రజిని తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు, ఎంపీ బెల్లానకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని పదాలపెట పరిధిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఇరు నేతలకు స్థానికులు, వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. మహిళలు హారతులు ఇచ్చి విజయ తిలకాలను దిద్దారు. అడుగడుగునా ప్రజలు నీరాజనం పట్టారు. అభివృద్ధి ప్రదాతకు వందనం అంటూ స్వాగతం పలికారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తులనే గెలిపించాలని తద్వారా నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా పయనించేందుకు అవకాశం ఉంటుందని కోలగట్ల వీరభద్ర స్వామి ఓటర్లను అభ్యర్థించారు. మరోసారి అవకాశాన్ని ఇస్తే సమస్యలను నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృతంలో సంక్షేమ పాలన సాగిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దీంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు నేరుగా అందాయన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందడంతో ప్రజల్లో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. ఇదే స్పూర్తితో మరోసారి తమకు అవకాశం ఇచ్చినట్లయితే అభివృద్ధి సంక్షేమాన్ని మరింతగా ప్రజల ముందుకు తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అధిక స్థానాలను కేటాయించడంతో బీసీల పక్షపాతిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. వాలంటరీ, సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పాలన గత పాలకులు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామి సంపూర్ణ సేవలు అందించారని అభివర్ణించారు. రహదారుల విస్తరణ, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, పట్టణ సుందరీ కరణ, తాగునీటి సౌకర్యాన్ని కల్పించారని గుర్తు చేశారు. పట్టణానికి దాహార్తి సమస్య తీరనిదిగా ఉండేదని అటువంటి పరిస్థితుల్లో 11 వాటర్ ట్యాంకులను నిర్మించి, 585 ఇంటర్ కనెక్షన్ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చారని అన్నారు. కావున మరోసారి తమకు అవకాశం ఇచ్చినట్లయితే మరింత అభివృద్ధి సంక్షేమం ప్రజల చెంతకు చేరుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాధరావు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, గ్రామ సర్పంచ్ సువ్వాడ శ్రీదేవి, కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి, జోనల్ ఇన్చార్జులు బొద్దాన అప్పారావు, బాడసింగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి

మంత్రి బొత్స, ఎం.పీ బెల్లాన, జెడ్పీ చైర్మన్ మజ్జి

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో గల ఎం.రాయవలస, జి మర్రివలస గ్రామం ల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాడు మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమాన్ని చూసి మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను ఆయన కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థను సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే పాలన అందే విధంగా, మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే ఈ ఘనత దక్కుతుందని ఆయన అన్నారు. ఆరోగ్యపరంగా పేద ప్రజలకు 25 లక్షల రూపాయలు ఆరోగ్య బీమా వర్తించినట్లుగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారు పేదవాడికి ఎంతో మేలు జరుగుతుందని ఉద్దేశ్యముతో ఆయన ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు అని మంత్రి అన్నారు. అలాగే నాడు- నేడు ద్వారా కార్పొరేట్ స్కూల్ లు దీటుగా పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, పేద ప్రజల పిల్లలకు స్కూల్ బ్యాగులు పుస్తకాలు, బట్టలు ఇంగ్లీష్ మీడియం చదువుకునే అవకాశాన్ని తీసుకొచ్చారని మంత్రి బొత్స ప్రజలను ఉద్దేశించి తెలియపరచడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలన్నీ మరలా అమలు అవ్వాలంటే మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వాలి కాబట్టి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ప్రజలను ఉద్దేశించి ఆయన కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా టిడిపి నాయకులు గ్రామాలు లో కల్లబొల్లి మాటలు చెబుతారు ఆ మాటలు నమ్మొద్దు అని, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని ఓటర్లను ఉద్దేశించి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అర్హత ప్రామాణికంగా తీసుకొని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా తమ బ్యాంకు ఖాతాలోకి జమ చేయబడడం జరుగుతుందని అలాగే అవినీతికి తోవ లేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి ఓటర్లను ఉద్దేశించి తెలియపరచడం జరిగింది. కాబట్టి మన రాష్ట్రానికి మరల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావాలి కాబట్టి తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లు ఉద్దేశించి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొత్స సందీప్,సిరివూరి వెంకటరమణ రాజు, కోట్ల వెంకట్రావు తాడ్డే వేణుగోపాలరావు, బూర్లే నరేష్, కే శివరామకృష్ణ ప్రసాద్,సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనలో నిరాదరణకు గుర్రై విసిగి వైసిపి లోకి....

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తెలుగుదేశం, జనసేనలో నిరాదరణకు గుర్రై విసిగి వేసారి వైసిపి తీర్థాన్ని పుచ్చుకుంటున్నామని 12వ డివిజన్ కు చెందిన పలువురు వెల్లడించారు. ఈ మేరకు కూటమి కి చెందిన 50 కుటుంబాల వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువాలను వేసి కోలగట్ల సాదరంగా ఆహ్వానించారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూటమికి చెందిన పలువురు వైసిపి తీర్థాన్ని పుచ్చుకొని, కోలగట్ల గెలుపునకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన కి చెందిన పలువురు వైసీపీలో చేరడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. ఎంతో మంది ఇప్పటికే తమ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన పట్ల, నగరంలో తాము చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై పలువురు చేరడం శుభపరిణామం అన్నారు. వారంతా నేటి నుంచి వైసీపీ కుటుంబ సభ్యులుగా మసలుతారని అన్నారు. ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి కష్టలు ఎదురైన కోలగట్ల అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. కరోనా కష్ట కాలంలో ప్రజలకు ఎంతో అండగా నిలిచామని గుర్తు చేశారు. అలాగే అన్ని వర్గాల ప్రజలకు అండదండగా నిలుస్తూ వారి కృషి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నారన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా ఎనీ టైం సర్వీస్ అనే నినాదంతో సేవలు అందిస్తున్నారన్నారు. భవిష్యత్తులో అందరి అభిమానంతో మరోసారి శాసనసభ్యులుగా గెలిచి మరింత ప్రజాసేవకు కోలగట్ల పునరంకితమవుతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, డాక్టర్ వి.ఎస్ ప్రసాద్, కార్పొరేటర్ వింత ప్రభాకర్ రెడ్డి,బొంగ భానుమూర్తి, కేవీపీ రాజు, పోతుల రాజు, పంచ గంట్ల ప్రవీణ్, యశ్వంత్, దొడ్డి మనోహర్, చోడిపిల్లి కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో 6వ.తరగతి ప్రవేశాలు ఆహ్వానం

పాఠశాల ప్రిన్సిపాల్ ఆఈశ్వర్‌రావు

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఏపీ ఆదర్శ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతి, ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు.6వ తరగతి ప్రవేశాలకు ఈనెల 31నుండి ఏప్రియల్ 6వ తేదీ వరకు, గడువు పొగిడించడం జరిగిందని ఏప్రిల్ 21న బక్కు నాయుడుపేట ఆదర్శ పాఠశాలల్లోనే 5వ తరగతి స్థాయి సిలబస్ తో తెలుగు, ఇంగ్లీషు మీడియములో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.6వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం ఓసీ,బీసీ విద్యార్థులు రూ.150లు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75 లను, నెట్ బ్యాంకింగ్. క్రెడిట్. డెబిట్, కార్డులను ఉపయోగించి పేమెంట్, గేట్వే ద్వారా పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు.తద్వారా కేటాయించిన జనరల్ నెంబరు ఆధారంగా ఏదైనా ఇంటర్నెట్ కేంద్రంలో www.cse.ap.gov.in లేదా https://apms.apcfss.in దరఖాస్తు చేసుకోవాలని. ఆబ్జెక్టివ్ టైపులో ఉన్న 6వ తరగతి ప్రవేశ పరీక్షలోఓసీ, బీసీ అభ్యర్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 30 మార్కులు సాధించాలని. ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయించబడ తాయని తెలిపారు. ప్రవేశానికి అర్హతలు 6వ తరగతికి వయస్సు: ఓసీ, బీసీ విద్యార్థులు 01-09-2012 నుండి 31-08-2014 మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2010 నుండి 31-08-2014 మధ్య జన్మించినవారై ఉండాలి. సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల్లో నిరవధికంగా 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలు చదివి, 2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలన్నారు.

జియ్యమ్మవలస లో జయహో బిసి

విశాలాంధ్ర-కురుపాం: తెలుగు దేశం పార్టీ ద్వారా బి సి సాధికారత సాధ్యం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ అన్నారు. శనివారం జియ్యమ్మవలస లో జయహెూ బీసీ కార్యక్రమం నిర్వహించారు.. టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి విజయానికి అందరూ సమన్వయం తో పనిచేయాలని, నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. బిసిలకు అగ్రస్థానంలో నిలిపింది.. టీడీపీ అని అన్నారు. అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, ఎంపీపీ బొంగు సురేష్ , టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.